ఉద్యోగ్ భవన్ ఆవరణలో స్వచ్ఛ విశాఖ

విశాలాంధ్ర-విశాఖ: స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రభుత్వము నిర్దేశించిన విధంగా రాష్ట్రంలో ప్రతి నెల 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ విశాఖలో భాగంగా వీఎంఆర్డీఏ కార్యాలయం ఉద్యోగ్ భవన్ పరిసరాల్లో ఉన్న చెత్తను ఉద్యోగులందరూ కలిసి తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె. రమేష్, కార్యదర్శి టి.మురళీకృష్ణ, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ సింగ్, ప్రణాళికాధికారులు , పరిపాలనాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగులతో కార్యదర్శి మురళీకృష్ణ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.

విద్యుత్ మీటర్ రీడర్ల సంఘం మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-విశాఖ : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర మొదటి మహాసభల గోడ పత్రికలను అల్లిపురం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 20 వ తేదీన విజయవాడ మహా నగరంలో జరుగనుంది. ఈ మహాసభ కి సుమారుగా 1500 మంది ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎస్ జె అచ్యుతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న మీటర్లను తొలగించి స్మార్ట్ మీటర్ల ప్రవేశపెడుతున్న సందర్భంగా రాష్ట్రంలో ఉన్న 4 వేల మంది విద్యుత్ మీటర్ రీడర్లు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అందువల్ల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. వారికి తక్షణమే ఈపీడీసీఎల్ లో ఇతర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించి, కనీస వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యూటీ వంటి చట్టబద్ధ సదుపాయాలు కల్పించి, వారందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మన్మధరావు, విశాఖ జిల్లా విద్యుత్ మీటర్ రీడర్స్ సంఘం ప్రతినిధులు ఎల్.రామకృష్ణ, కె.శివారెడ్డి డి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ఉక్కు కార్మికులను అన్యాయం చేయొద్దు ...

విశాలాంధ్ర-పెదగంట్యాడ : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. ఉక్కు కర్మాగారం లో కష్టించి పని చేస్తున్న పర్మినెంట్ కార్మికులు లకు, కాంట్రాక్టు కార్మికులకు 5 నెలలుగా అరకొర జీతాలు చెల్లింపు చేయడంతో ఆర్థిక కష్టాలను ఎదుర్కొనలేకపోతున్నారు. చట్టపరంగా రావాల్సిన హక్కు లు కూడా ఉక్కు యాజమాన్యం తుంగలో తొక్కుతున్నారు. ఉక్కు యాజమాన్యం పై రాజ్యాంగ ప్రకారం పరంగా డాక్టర్ బి ర్ అంబేద్కర్ కల్పించిన కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతూ ఉక్కు శ్రామిక సంఘం అధ్యక్షులు యమ్ కోటేశ్వరరెడ్డి రెడ్డి గౌరవాధ్యక్షులు కరణం సత్యారావు ప్రధాన కార్యదర్శి బొద్దు పైడి రాజు, అడిషనల్ జనరల్ సెక్రటరీ బొద్దు రమణ, కె వేణు గోపాల్ రెడ్డి ఆర్గనైజేషన్ అధ్యక్షులు,జె జాన్ ఉక్కు యాజమాన్యం ను డిమాండ్ చేశారు.50 శాతం ఉక్కు నిర్వాసితులు లకు ఉపాధి ని ఉక్కు యాజమాన్యం నిలుపు దలచేసిన చేసి పొట్టలు కొట్టవద్దు అని వెంటనే యాభై శాతం ఉపాధి అమలు చేసేందుకు ప్రజా ప్రతినిధులు ఉక్కు యాజమాన్యం పైన ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వం పై ప్రజా ప్రతినిధులు ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని శ్రామిక సంఘం యూనియన్ విజ్ఞప్తి చేశారు. ఉక్కు ఉన్నత యాజమాన్యంన్ని సరిచేయాలని గాడీలో పెట్టే విధంగా ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్యులు జాతీయ తెలుగు దేశం పార్టీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ బాబు ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఉక్కు కాంట్రాక్టు కార్మికులు ఉద్యగభద్రత ఉక్కు యాజమాన్యం నాశనం చేసే విధానం లో కొత్త ప్రయోగం తో గేట్ పాస్ లు విధానం ద్వారా భయబ్రాంతులకు గురిచేయడం తక్షణమే ఆపి పాత విధానం లో 3 నెల లు పాస్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉత్పత్తి ఉత్పాదకత లో కష్టించి పనిచేసే వారికి అన్యాయం చేస్తున్న ఉక్కు యాజమాన్యం ఇటీవల 271 మందికి గేట్ పాస్ లు నిలుపు దలచేసి కడుపులు కొట్టే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు. పై సమస్య పరిష్కారం కోసం 23.2.25. తేదీ న నిరసన కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

ప్రజలంతా పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-ఆనందపురం: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి నెలలో మూడో శనివారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలంలో బంటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కార్యదర్శి షేక్ షమ్ము ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక కార్యదర్శి మాట్లాడుతూ ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రపరుచుకోవాలని అలాగే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చెత్తకుండీలో మాత్రమే వేయాలని పరిశుభ్రత పాటించడం మన అందరి బాధ్యతని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలిపారు. పంచాయతీ పరిధిలో కొంతమేర రోడ్లను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రపరిచారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాన పైడిరాజు, వార్డు మెంబర్లు ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ లో బోరు పునరుద్ధరించిన అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు శాంతినగర్ లో గత రాత్రి అక్రమంగా తొలగించిన తాగునీటి బోరును జీవీఎంసీ అధికారులు శనివారం పునరుద్ధరించారు. అర్ధరాత్రి తాగునీటి బోరు తొలగించారు శీర్షికన విశాలాంధ్రలో ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు ఘటనస్థలికి వెళ్లి స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. తొలగించిన బోరు ప్రదేశంలో తాత్కాలికంగా డమ్మీ బోరును ఏర్పాటు చేశారు. అయితే బోరుకు మరమ్మతులు చేసి తాగునీరు అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ద్రోణంరాజు నగర్ రోడ్డు బాగు చేయరూ!

విశాలాంధ్ర-పెందుర్తి: జీవీఎంసీ 97వ వార్డు ద్రోణంరాజు నగర్ రోడ్డు బాగు చేయాలని అక్కడి ప్రజలు అధికారులను ప్రాధేయ పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా శిధిలమైన దారిలో రాకపోకలు సాగిస్తూ నరకయాతన పడుతున్నామని, రాజకీయ నాయకులు గానీ అధికారులు గానీ ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని వారు ఆవేదన వెలిబుచ్చారు. వందలాది కుటుంబాలు నివసిస్తున్న తమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాళ్లు తేలిన రోడ్డులో ప్రయాణిస్తూ రోజు ప్రమాదాల బారిన పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-పద్మనాభం : ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగినది. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల థీమ్ "సోర్స్ రిసోర్స్" ప్రకారం విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త మరియు ప్రమాదకరమైన చెత్త వేరు చేయడం దానివల్ల కలిగే లాభాలను విద్యార్థులకు అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థిని విద్యార్థుల చేత బోధన బోధనేతర సిబ్బంది చేత చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్నటువంటి తడి చెత్తను పొడి చెత్తను మరియు ప్రమాదకరమైన చెత్తను వేరు చేసి కళాశాలను శుభ్రపరచడం జరిగినది. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి , స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ డి ప్రవీణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ అప్పలనాయుడు, శ్రీను,అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

"మాస్టరింగ్" ఫైనాన్సియల్ సర్వీసెస్ మార్కెటింగ్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు డా.జి. శ్రీనివాస రావు సంయుక్తంగా రాసిన "మాస్టరింగ్" ఫైనాన్సియల్ సర్వీసెస్ మార్కె టింగ్ అనే పుస్తకాన్ని నేడు ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.శశి భూషణరావు ఆయన కార్యాలయంలో ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు ,రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, ఐ.ఏ.ఎస్.ఈ.ప్రిన్సిపాల్ ఆచార్య నగ రాజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇక ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహాలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శనివారం స్వచ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. రాష్ట్ర దేవదాయశాఖ ఇంచార్జ్ కమిషనర్ కె రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధమయ్యారు. కొండ పైన అర్చక స్వాములు, అధికారులు, సిబ్బంది స్వచ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత చేపట్టారు. అదేవిధంగా ప్రతిజ్ఞ చేశారు.

వ్యర్థ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : వ్యర్థ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదామని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు . శనివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా 2వ జోన్ ఎండాడ ప్రాంతంలో ఆర్.ఆర్.ఆర్ సెంటర్ ప్రాంగణంలో ఫిబ్రవరి 15 శనివారం వ్యర్థాల విభజన, సేంద్రీయ ఎరువు తయారీ వాటి వినియోగముపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని నిత్యం ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కాలువలలో, బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా వాటిని తడి ,పొడి ,ప్రమాదకరమైన వ్యర్థాలుగా విభజించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు.అలాగే తడి వ్యర్థాలనుండి ఇంటి వద్దే సేంద్రియ ఎరువును తయారు చేసుకుని మిద్దె తోటలపై, కమ్యూనిటీ గార్డెన్లలో కూరగాయలు, పండ్లు, పూల మొక్కలకు వినియోగించుకోవాలని తద్వారా ఆర్థిక లాభం చేకూర్చుకోవడమే కాకుండా , ఆహ్లాదకరమైన పర్యావరణం చేకూరి ఆరోగ్య జీవనానికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాలు, బహిరంగ ప్రదేశాల్లో,కాలువలలో పడవేయడం వలన కాలువలలో అడ్డంకులు ఏర్పడి పొంగిపొర్లుతున్నాయన్నారు. తద్వారా జీవీఎంసీ కి ఎంతో ఆర్థిక నష్టం కలుగుతోందని, దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు.వ్యర్థాల పునర్వినియోగ ప్రక్రియకు నివాసిత సంక్షేమ సంఘాలు, ఎస్ హెచ్ జి మహిళా సభ్యులు, ఆర్పీలు సహకరించినట్లయితే వ్యర్థ రహిత నగరంగా విశాఖను ప్రజల సహకారంతో తీర్చిదిద్దవచ్చు నన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నెలరోజుల పాటు ప్రజలందరూ పాటించి అవగాహన కలిగి ఉండాలని తద్వారా స్వచ్ఛ విశాఖను మనం అభివృద్ధి చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు రాష్ట్రమంతటా , స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా నగరంలో గల అన్ని వార్డులలో అన్ని ప్రాంతాలలో ప్రజల సహకారంతో జరుగుతున్నాయన్నారు. అనంతరం తడి, పొడి మరియు ప్రమాదకరమైన వ్యర్థాల విభజన, సేంద్రీయ ఎరువు తయారు చేసే ప్రక్రియ ప్రదర్శనను పరిశీలించిన అనంతరం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన తదుపరి ప్లకార్డులతో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 3వ శనివారం సేంద్రియ ఎరువు తయారీ దాని వినియోగం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సేంద్రియ ఎరువు తయారుచేసి మిద్దె తోట్లకు ఉపయోగించడం ద్వారా ఆర్థిక లాభం, ఆరోగ్యము, పర్యావరణ పరిరక్షణ , నగర పచ్చదనం మొదలైనవి చేకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధానవైద్యాధికారి డాక్టర్ .ఇ.ఎన్.వి.నరేష కుమార్, కార్యనిర్వాహక ఇంజినీరు శాంతిరాజ్, ఎ.ఎం.ఒ.హెచ్. డాక్టర్ ఎన్.కిషోర్, ఉద్యానవనం అధికారులు, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఎపిడిలు, నివాస సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు , గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-పెదగంట్యాడ: అర్హులైన పేదలందరికీ పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) డిమాండ్ చేసింది. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెదగంట్యాడ మండలం గంగవరం గ్రామం లో సిపిఐ శ్రేణులు గత రెండు రోజులుగా అర్హులైన పేదల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటి స్థలం లేక అనేక మంది పేదలు ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు . పాలక పార్టీలకు పేదలు ఇంటి స్థలం ఇవ్వాలని అనేక మార్లు విజ్ఞప్తులు చేసి నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. పేద లందరికీ స్వంత ఇంటి స్థలం కోసం సిపిఐ రాష్ట్ర సమితి పోరాడుతున్న దని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లె టి పోలయ్య, కె.పోతయ్యా, సోమేష్, మాధవ రావు, పోలారావు పాల్గొన్నారు.

రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో అదీప్ రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి: సబ్బవరం మండలం, బంగారమ్మ పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కోదండ సీత రాములవారి ఆలయం ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో శ్రీరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో బంగారంపాలెం ఎంపీటీసీ సభ్యులు రాపేటిరాము, సబ్బవరం ఎంపీపీ బోకంసూర్య కుమారి రాము నాయుడు, మాజీ జెడ్పిటిసి కోటానరాము, ముల్లు నాయుడుపాలెం సర్పంచ్ బోని నాయుడు, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, మల్ల బాలాజీ, పెందుర్తి మండలం వైస్ ఎంపీపీ చీరికి దేవుడు, బీసెట్టి వెంకట్రావు, రాము, ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిజాలు రాస్తే పత్రికకు నోటీసులా.!

ఆర్డీవో శ్రీలేఖ తీరుపై మండి పడిన ప్రజా, రాజకీయ పార్టీల, జర్నలిస్టు నేతలు

విశాలాంధ్ర-విశాఖ సిటీ : నిజాలు రాస్తే పత్రికకు నోటీసులిస్తారా అని ఆర్డీవో శ్రీలేఖ వ్యవహార తీరుపై దళిత, మహిళ ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల, జర్నలిస్టుల నేతలు మండి పడ్డారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్, లీడర్ పత్రిక సంపాదకులు వివి రమణ మూర్తికి విశాఖ ఆర్డిఓ శ్రీలేఖ తనకు లేని అధికారాలను కట్టబెట్టుకొని చట్ట విరుద్ధమైన నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆర్డీవో శ్రీలేఖ పంపిన నోటీసులు ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ, చట్ట విరుద్ధంగా ఉందని దానిని వ్యతిరేకిస్తూ శనివారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారంతా బగ్గుమన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్రాన్ని పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఆమె నోటీసులు పంపించి బెదిరింపులకు పాల్పడే విధంగా అందులో సారాంశం ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవాలను వెల్లడి చేసే హక్కు ఉందని, ఆమె పంపిన చట్ట విరుద్ధమైన ఈ నోటీసు దానిని నిరాకరిస్తుందన్నారు. విశాఖలో అనేక భూముల కుంభకోణాలు జరుగుతున్నాయని, నిత్యం పత్రికలు చానల్స్ వాటిని వెలుగులోకి తెస్తున్నాయని గుర్తు చేశారు. ఆర్డీవో శ్రీలేఖ పంపించిన నోటీసు ప్రకారం అయితే వాటిని వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వం దృష్టికి, ప్రజలకు తెలియజేయకూడదని వారంతా ఆమెను ఎద్దేవా చేశారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియాను బెదిరిస్తారా అంటూ వారంతా మండిపడుతూ నోటీసులను వెనక్కి తీసుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు జర్నలిస్ట్ సంఘాలతో ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. ఆర్డీవో శ్రీలేఖను సస్పెండ్ చేసి రాజ్యాంగానికి విరుద్ధంగా నోటీసుల పంపిన ఆమెపై చర్యలు తీసుకునేలా భవిష్యత్తు కార్యచరణ రూపొంది స్తున్నట్టు వారు వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం లక్ష్మి, రాజకీయ ఖైదీల విడుదల కమిటి కన్వీనర్ న్యాయవాది కే పద్మ, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు డెంకాడ ఆనంద్, ఏపీడబ్ల్యూజే నాయకులు సీనియర్ జర్నలిస్టు వర్మ, ఏపీ జర్నలిస్ట్ సంఘం నాయకులు ఇఎన్ఎస్ బాలు, భీమ్సేన్ వార్ నాయకులు డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్, టిడిపి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ వివి గిరి, ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ ప్రతినిధి మాస్టర్ కిషోర్, కాంగ్రెస్ నాయకులు సోడదాసి సుధాకర్, చైతన్య మహిళా సమైక్య నాయకులు లలిత, భారత నాస్తిక సమాజం ప్రతినిధులు జె శ్యామల విజ్ఞానంద్, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రెసిడెంట్ వెంకటలక్ష్మి, అరుణోదయ ప్రతినిధి బాలనాగమ్మ, ఏపీ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వాల్మీకి నాగరాజు, విదసం బూసి వెంకటరావు, ముదపాక భూముల బాధితుల సంఘం ప్రతినిధి నీలాపు రమణ, ఇతర నేతలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించండి

వీఎంఆర్డీఏ ఎంసీ విశ్వనాథన్

విశాలాంధ్ర-విశాఖ : అనధికార లే అవుట్లు, స్థలాల క్రమబద్ధీకరణ (ఎల్ ఆర్ ఎస్ -2020) పథకానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని వీఎంఆర్డీఏ ఎంసీ కెఎస్ విశ్వనాథన్ అన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మెమో జారీ చేసింది. ఈ నేపథ్యంలో శనివారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్ టి పి) లతో జరిగిన సమీక్షా సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల వద్ద పెండింగ్ ఉన్న అప్రోచ్ రహదారులు, కల్వర్టులకు సంబంధించిన నిరభ్యంతర ధృవీకరణ పత్రాలను సాధ్యమైనంత త్వరగా సమర్పించి నిర్దేశించిన కాల పరిమితిలోగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎల్ టి పి ల వ్యక్తిగత లాగిన్లలో అధిక సంఖ్యలో పెండింగ్ ఉన్న ఉన్న దస్త్రాలను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షార్ట్‌ఫాల్ అందుకున్న దరఖాస్తుదారులు కుడా సంబంధిత దస్త్రాలను వీఎంఆర్డీఏకి సాధ్యమైనంత త్వరగా సమర్పించి, దరఖాస్తులను క్లియర్ చేయడంలో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, ప్లానింగ్ అధికారులు చామంతి, అరుణవల్లి మౌనిక, కిషోర్, విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల ఎల్ టి పి లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో సమష్టిగా పనిచేయాలి...



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: విశాఖ నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో జీవీఎంసీ అధికారులు సమిష్టిగా పనిచేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డా.ఎమ్ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో తన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి నుండి శతశాతం విభజించిన వ్యర్థాల సేకరణ జరగాలని, నగరంలో డ్రైనేజీలలో ఎక్కువగా వ్యర్థాలు (డ్రైనేజ్ వల్న రబుల్ పాయింట్స్) వేస్తున్న ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రత చర్య చేపట్టాలని, అలాగే వ్యర్థాలు వేసే వారిని గమనించి వారి వద్ద నుండి అపరాద రుసుములను వసూలు చేయాలని , బహిరంగ ప్రదేశాలలో అధికంగా వ్యర్థాలు వేస్తున్న ప్రదేశాలను (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్) గుర్తించి పరిశుభ్రతా చర్యలను సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. స్టీల్ ప్లాంట్ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించుకునేలా , దోమలు వృద్ధి చెందకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టేలా స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి తెలియపరిచి చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా , మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రజలకు సంభవించకుండా నిత్యం అవసరమగు ప్రాంతాలలో ఫాగింగ్, స్ప్రేయింగ్ మొదలైన చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా ప్లానింగ్ కార్యదర్శులు, వీఆర్వోలు, జోన్ల కమిషనర్లు సంయుక్తంగా ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిత్యం పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీచ్ రోడ్డు లోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని నగరంలో గల డెబ్రిస్ తో కప్పి వేసి విస్తరణ చేసేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మురుగు కాలువల గుండా వెళ్లే తాగునీటి పైపులను గుర్తించి తాగునీరు కలుషితం కాకుండా చూడాలని,నిత్యం ప్రజలకు అందించే తాగునీరును శతశాతం అందేలా చర్యలు చేపట్టాలని, నగరంలో భూగర్భ మురుగునీటి కనెక్షన్లను గృహ యజమానులు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రధాన కాలువలు భూగర్భ డ్రైనేజీలోని అడ్డంకులను గుర్తించి మురుగునీరు పొంగిపొర్లకొండ కాలువలలోని పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరును ఆదేశించారు. ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాల లో భాగంగా వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి, సోషల్ మీడియా , సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆయా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. మార్చి 31వ తేదీ నాటికి రావలసివున్న 100 కోట్ల పన్నులను వసూలు చేయాలని డిసిఆర్ శ్రీనివాస్ ను ఆదేశించారు. అన్న క్యాంటీన్ లను నిత్యం పరిశీలిస్తూ పేదలకు అందించే ఆహారం నాణ్యత ,పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు మొదలైనవి సక్రమంగా ఉండేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సి డి పీఎం సత్యవేణిని ఆదేశించారు. అన్ని వార్డులలో నిత్యం జోనల్ కమిషనర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆదర్శ్ విద్యార్థులకు స్టార్టప్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు స్టార్టప్ అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఎస్ ఈ ఫ్లోరా తెలియజేశారు. శనివారం ఐఐసీ ఈఐఎస్సి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సీనియర్ మేనేజర్ ఇన్ మార్కెటింగ్ డిపార్ట్మెంట్, ఫౌండర్ అండ్ సీఈఓ, వి నెక్సస్ హబ్ విద్యార్థులకు స్టార్టప్ బిజినెస్ మధ్య వ్యత్యాసం గురించి తెలిపారు. విద్యార్థులు వారి వినూత్న అలోచనలను చర్చించి వారి సలహాలు సూచనలు కొరకు తమతో సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కమల రాణి, వైస్ ప్రిన్సిపల్ ఏ శ్రీనివాసరావు, ఏవో జి రవిబాబు, మెంబర్స్ నాగమణి, రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి.థియోఫిలస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్తూ వినూత్న ప్రయత్నాలు చేయాలని సూచించారు.

విశాలాంధ్ర - విశాఖపట్నం
పేజి : 2
ఆదివారం 16, ఫిబ్రవరి 2025

విత్ యు లైక్ ఫ్యామిలీ, విత్ యూ ఆల్వేస్" క్యాంపెయిన్‌ను ప్రవేశపెట్టిన టాటా ఏఐజీ

విశాలాంధ్ర-విశాఖ సిటీ: ప్రతి కుటుంబంలోను అంతర్గతంగా ఉండే ప్రేమ, సంరక్షణతో కూడుకున్న బంధాన్ని ఆవిష్కరించేలా 'విత్ యూ లైక్ ఫ్యామిలీ, విత్ యూ ఆల్వేస్' పేరిట భారతదేశపు దిగ్గజ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తమ తాజా బ్రాండ్ క్యాంపెయిన్‌ను ప్రవేశపెట్టింది. పైకి చెప్పకపోయినా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా మన వారు మనకు జీవితంలోని అన్ని దశల్లోనూ వెంట ఉంటారనే ఒక భరోసా భావాన్ని వ్యక్తపరిచేలా ఈ ప్రచార కార్యక్రమం ఉంటుంది. జీవితంలోని వివిధ దశల్లో "తండ్రి" మరియు "కుమారుడి" మధ్య బంధాన్ని ఇది ఆవిష్కరిస్తుందని టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి వెల్లడించారు.

స్మార్ట్ కూలింగ్ తో సాంసంగ్ బెస్పోక్ ఏఐ ఫీచర్లు

విశాలాంధ్ర-విశాఖపట్నం: దేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈరోజు 330లీటర్ %ఇ% 350 లీటర్ సామర్థ్య శ్రేణిలో దాని తాజా బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను విడుదల చేసింది. ఈ కొత్త శ్రేణి ఏఐ ఎనర్జీ మోడ్, ఏఐ హోమ్ కేర్ మరియు స్మార్ట్ ఫార్వర్డ్ వంటి అధునాతన ఏఐ - ఆధారిత లక్షణాలను సొగసైన డిజైన్‌లు మరియు బహుముఖ నిల్వ ఎంపికలతో అందిస్తుంది. భారతీయ వినియోగదారుల ప్రత్యేక అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ సిరీస్, కార్యాచరణ, శైలి మరియు ఆవిష్కరణల సామరస్యపూర్వక మిశ్రమాన్ని అందిస్తుంది. కొత్త బెస్పోక్ ఏఐ రిఫ్రిజిరేటర్లు స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్, మెరుగైన ఫ్రెష్‌నెస్ నిలుపుదల మరియు యాక్టివ్ ఫ్రెష్ ఫిల్టర్‌ను అందిస్తాయి, ఇది 99.9 శాతం వరకు హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తుంది.

హెచ్ సి ఎల్ టెక్ ఎర్లీ కెరీర్ ప్రోగ్రాం టెక్ బీ కోసం దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విశాఖపట్నం: 2023, 2024లో తమ 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, 2025లో తమ 12వ తరగతిని పూర్తి చేసే వారు తమ టెక్ బీ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రముఖ అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ హెచ్ సీఎల్ టెక్ ప్రకటించింది. 12వ తరగతి తరువాత తమ కెరీర్‌ను ప్రారంభించడానికి ఇది విద్యార్థులకు అవకాశం ఇస్తుంది. ఈ ప్రోగ్రాం భారతదేశవ్యాప్తంగా విద్యార్థులు అందరికీ అందుబాటులో ఉంటుంది. ఎంపిక చేయబడిన అభ్యర్థులు హెచ్ సీఎల్ టెక్ తో 12 నెలల శిక్షణ పొందుతారు. విజయవంతంగా ప్రోగ్రాం పూర్తి చేసిన వారికి కంపెనీతో ఫుల్-టైమ్ ఉద్యోగాలు కేటాయించబడతాయి మరియు ప్రతిష్ఠాత్మకమైన సంస్థలైన బిట్స్ పిలానీ, ఐఐటీ కొట్టాయం, శాస్త్ర యూనివర్సిటీ మరియు అమిటీ యూనివర్సిటీ ఆన్ లైన్ వంటి సంస్థల నుండి పార్ట్-టైమ్ లో ఉన్నత విద్యను కొనసాగించవచ్చు.

విశాఖపట్నంలో ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-విశాఖ క్రైమ్: విశాఖపట్నం పోలీసులు ఓ మహిళను వేధిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడు మూడు ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు సృష్టించి, బాధితురాలి ఫోటోలను మార్ఫింగ్ చేసి, ఆమెను న్యూడ్ వీడియో కాల్ చేయమని వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని కంచరపాలెంకు చెందిన వ్యక్తి గా గుర్తించి,అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఎవరికైనా అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియోలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే మన సోషల్ మీడియా ఎకౌంటు ను ప్రైవేటు లో పెట్టుకోవాలని మరియు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసువారు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్ వారి నెంబరు 7995095799 కు కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు,ఇలాంటి నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

ముగిసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్"పై రెండు రోజుల వర్క్‌షాప్

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్,ముదునూరు డ్రీమ్స్ అకాడమీ మరియు డాక్టర్ పల్లంసెట్టి సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ సహకారంతో విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్‌లో "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్"పై రెండు రోజుల వర్క్‌షాప్ నేడు ముగిసింది. RNN, GANN, CNN, ML మరియు DL అల్గారిథమ్‌లు మరియు MATLABలో వాటి అమలు వంటి అంశాలపై ప్రసాద్ నా పత్రాలు సమర్పించారు. వర్క్‌షాప్‌లో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్. ఆర్. పద్మశ్రీ, ప్రొఫెసర్. ఎస్. పల్లం సెట్టి ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ కె. సౌమ్య, ముదునూరు డ్రీమ్స్ అకాడమీ వ్యవస్థాపకుడు & ఛైర్మన్ డా. ఎం.ఎస్. రాజు ముదునూరు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో సలహా మండలి సభ్యులు సతీష్ మరియు ఐ. శ్రీనివాసరావు విలువైన సలహాలను అందించారు.

రాజ్యాంగంతోనే దేశ ప్రజలకు సమాన హక్కులు

ఐడిజేఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై సదస్సు

విశాలాంధ్ర-విశాఖ కల్చరల్: దేశ ప్రజల హక్కులను రక్షించే పాత్రను భారత రాజ్యాంగం పోషిస్తుందని అది ప్రజల జీవన విధానంలో భాగమని మాజీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డా.కె.రాజ శిఖామణి స్పష్టం చేశారు. నగరంలోని బుల్లయ్య కాలేజీ రామా టాకీస్ రోడ్ లోని అంబేద్కర్ భవన్ లో శనివారం ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టుల నెట్వర్క్ (ఐడిజెఎన్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం- ఆవశ్యకత -పరిరక్షణ అంశంపై సదస్సును నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం ప్రాతిపదికపై దేశ ప్రజలకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు దక్కిందన్నారు.కుల,మత, లింగ, ప్రాంతీయ సాంస్కృతిక అసమానతలను రాజ్యాంగ రూపుమాపిందని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడటానికి మీడియా ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా మహిళలకు అన్ని హక్కులు కల్పించడం ద్వారా వారు అన్ని రంగాలలో ఎదిగగాన్నారు.ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ లా కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోట పల్లవి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం పిల్లర్ లాంటిదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినంత మాత్రాన అది రాజ్యాంగ ఉల్లంఘన క్రిందకు రాదన్నారు.భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం చట్టసభలు,కోర్టులతో సహా ఎవరికీ లేదని చెప్పారు.రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు,ఇతర ఇతర హక్కులు ప్రజలకు ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని వాటిని పూర్తి స్థాయిలో అమలు చేసుకోవడం ద్వారా మరింత అభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్ర పతి అవార్డు గ్రహీత ఇ. పి. ఎస్. అధ్యాపకురాలు ఇ. పి. ఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలన్నీ రాజ్యాంగ ప్రవేశికలో ఉన్నాయని ప్రతి పాఠశాలలో ఆ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని చెప్పాలన్నారు. బోధించు,సమీకరించు,పోరాడు నినాదాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు అందించారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ విజ్ఞానానికి గుర్తుగా గౌరవించడం మనకు గర్వకారణం అన్నారు. ఐడిజెఎన్ రాష్ట్ర అధ్యక్షుడు తంగేటి నానాజీ (నాని)మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కుల వివక్ష కలిగిన 14 దేశాల్లో కుల నిర్మూలనా అవగాహనతో పనిచేయడానికి జర్నలిస్టులతో ఐడిజెఎన్ ఏర్పడిందని తెలిపారు. జర్నలిస్టుల్లో వృత్తిపరమైన అభివృద్ధి, ఆర్థిక స్థాయి పెంపుదల సాధించడంతోపాటు దళిత, బహుజన సామాజిక వర్గాలకు వృత్తిపరంగా సహకారం అందించడానికి సమస్త పని చేస్తుందని పేర్కొన్నారు.న్యూరో సైకియాట్రిస్ట్ డా. బి.రమేష్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అంబేద్కర్ పాత్ర మహోన్నతమైందని ఆయన అందరివాడు అని కొనియాడారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమలు, సంస్థలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెబితే దానికి వ్యతిరేకంగా నేడు ప్రైవేటీకరణ కొనసాగుతుందని ఇది రిజర్వేషన్లను పరోక్షంగా తొలగించటమేనన్నారు. రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం అని దళిత బహుజనులంతా ఆ దిశగా పయనించాలని కోరారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. లోకేర్ బాబు మాట్లాడుతూ అసమానతలు కలిగిన భారత దేశంలో అందరికీ సమాన అవకాశాలు, రిజర్వేషన్లను రాజ్యాంగం ద్వారా పొందామన్నారు.అన్ని రంగాల్లో ఇంత అభివృద్ధి సాధించిందంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే దానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మనభూమి దినపత్రిక ప్రచురించిన అంబేద్కర్ -పూలే క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అతిథులకు అంబేద్కర్ చిత్రపటాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐడిజెఎన్ ప్రతినిధులు పి.సత్యనారాయణ, కె.చంద్రమోహన్,సైమన్,మధు, మురళి,వరద,శేషు,కోన ప్రకాష్,జాన్ వరబాబు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత వల్లే ఆరోగ్యం

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, ఆరోగ్యకర, ఆహ్లాదకర వాతావరణంలో పని చేద్దామని స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫిబ్రవరి నెల మూడో శనివారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఇతర సంస్థల పరిధిలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో, అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తాచెదారం తొలగించారు. గార్డెన్ లోని పిచ్చి మొక్కలను తీసేశారు. తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరు చేస్తూ డస్ట్ బిన్లలో వేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ఆవశ్యకతను తెలుపుతూ పోస్టర్లు ప్రదర్శించారు. ప్రమాదకర వ్యర్థాలను, తడిచెత్తను, పొడిచెత్తను ఎలా వేరు చేయాలి, ఎలా తరలించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, దాని ఆవశ్యకతను గుర్తించి ఇతరులకు తెలియజేయాలని సూచించారు. భాగంగా ప్రతి ఒక్కరూ సేకరించిన వ్యర్థాలను వేర్వేరు డబ్బాల్లో వేసి తరలించాలని పేర్కొన్నారు. తడి, పొడి చెత్త, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేసి తరలించటంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. స్వచ్ఛ విశాఖ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం అందరి చేతా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు జిల్లాలోని కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్ స్టేషన్, వసతి గృహాలు, ప్రార్థనా మందిరాలు, పర్యాటక ప్రాంతాలు, పార్కులు, వాణిజ్య సముదాయాలు తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. ఆయా కార్యాలయాలు, సంస్థల పరిధిలో పరిశుభ్రతా చర్యలు చేపట్టుకొని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని, దాని ఆవశ్యకతను అందరికీ తెలియజేస్తామని పేర్కొంటూ ప్రతిజ్ఞ చేశారు. కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉప కలెక్టర్ శేషశైలజ, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఇతర సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గౌరమ్మ సంబరాలు

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 89వ వార్డ్ లో గౌరమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, కార్పొరేటర్ వెంకట రమేష్ తదితరులు పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పలు రకాల తినుబండారాలు అమ్మవారికి సారె ను మహిళా భక్తులు ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. సంబరాల్లో నెల దాన్సులు, డాన్స్ బేబీ డాన్స్ , లైటింగ్ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంబరాల్లో ఏటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గోపాలపట్నం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఎన్ఎస్ఆర్ఐటిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -ఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఆనందపురం : మండలంలో నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల సాంకేతిక నందు ఎన్ఎస్ఎస్ యూనిట్- ఎ, ఎన్ ఎస్ రాజు బ్యాంక్, వాసు ఇంటర్నేషనల్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం కళాశాల ఏర్పాటు చేశారు. సుమారు 118 యూనిట్ల బ్లడ్ ను స్టూడెంట్స్, స్టాఫ్ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ సీఎంకే మాట్లాడుతూ రక్తదానం అనేది ముగ్గురు వ్యక్తులకు ప్రాణదానం చేయడానికి ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంభ ప్రసాద్, సి ఎంవో డాక్టర్ సుబ్బరాజు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ హరగోపాల్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ స్టూడెంట్స్ వాలంటీర్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానానికి శ్రీకారం సృజనాత్మకత విధానంలో బోధన

విశాలాంధ్ర-పద్మనాభం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్టివలస ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మరళీమోహనరావు ఉపాధ్యా యులలో నూతన విద్యా విధానానికి తగినట్లుగా మారుతున్న కాలానుగుణంగా ఎలా బోధించాలో పాఠశాలల సముదాయ కార్యక్రమంలో మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ఉపాధ్యాయులకు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు శిక్షణ నివ్వడం జరిగిందని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టివలస ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మురళీమోహన రావు ఆధ్వర్యంలో ఒకటి నుండి 10వ తరగతి బోధించు అన్ని తరగతుల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలు పెంపొందించడం పాఠశాలలను బలోపేతం చేయడం తదితర అంశాలపై అర్థిందునివ్వడానికై ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పాఠశాల సముదాయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు. భీమునిపట్నం మండలంలో మొత్తం ఆరు పాఠశాలల సముదాయాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టి వలస, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్. తాళ్లవలస, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిప్పాడ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల భీమునిపట్నం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగమారిపేటలో స్మార్ట్ కాంప్లెక్సు లు ఏర్పాటుచేసి మండల పరిధి లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ద్వారా శిక్షణను ఇచ్చారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .రోజామణి, వైఎస్‌విపిడి .జె స్వామి, పి.వి.శ్రీనివాస్, సీఆర్పీ తాటిపూడి. త్రినాథ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం. కుమారి తదితరులు పాల్గొన్నారు.